# నిజం చెపుతాం

Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 14-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 333 | పేజీలు: 4 | వెల: రూ.1/-
























# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 14-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 333 | పేజీలు: 4 | వెల: రూ.1/-









## కిషన్ రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు...

- ప్రధాని మోదీతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన చిరంజీవి
- ఢిల్లీలో సంక్రాంతి సంబరాలు
- ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ...
- ప్రత్యేక అతిథిగా చిరంజీవి

2



## కొత్త రేషన్ కార్డుల జారీకి మార్గదర్శకాలు

ఈ నెల 26 నుంచి రేషన్ కార్డులను జారీ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం

- క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత రేషన్ కార్డుల జారీ

హైదరాబాద్,జనవరి13,(నిజం చెపుతాం) రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ ప్రభుత్వం ఈరోజు మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ నెల 26 నుంచి రేషన్ కార్డులను జారీ చేయనున్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ఎంతోమంది ఎదురు చూస్తున్నారు. తాజా నిర్ణయంతో, ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న వినతుల పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందడుగు వేసింది. మంత్రివర్గం ఉపసంఘం సిఫార్సులకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపిక జరగనుంది. దరఖాస్తులను నిశితంగా పరిశీలించాక కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు క్షేత్రస్థాయి పరిశీలన కోసం పంపిస్తారు. మండలస్థాయిలో ఎంపీడీవో, యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారు. రేషన్ కార్డు ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డుల్లో ప్రదర్శించి, చదివి వినిపించిన తర్వాత ఆమోదం లభిస్తుంది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

-కరీంనగర్‌కు తీసుకువెళుతున్న పోలీసులు



- ఓ న్యూస్ ఛానల్ కార్యక్రమంలో మాట్లాడి వస్తుండగా అరెస్ట్
- అరెస్ట్ చేసేందుకు కరీంనగర్ నుంచి వచ్చిన 35 మంది పోలీసులు

హైదరాబాద్,జనవరి13,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో ఆయన ఓ న్యూస్ ఛానల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తుండగా 35 మంది పోలీసులు వచ్చి అదుపులోకి తీసుకున్నారు. కౌశిక్ రెడ్డిని హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు తరలిస్తున్నారు. సోమవారం సాయంత్రం కౌశిక్ రెడ్డిపై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కరీంనగర్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్న కరీంనగర్ కలెక్టరేట్‌లో తన ప్రసంగాన్ని అడ్డుకొని దురుసుగా ప్రవర్తించారని సంజయ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.




## నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు

- నిజామాబాద్ వాసులకు నరేంద్రమోదీ సంక్రాంతి కానుక
- జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్‌గా గంగారెడ్డి నియామకం

హైదరాబాద్,జనవరి13,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రజలకు.. ముఖ్యంగా నిజామాబాద్ వాసులకు ప్రధాని నరేంద్రమోదీ సంక్రాంతి కానుక ఇచ్చారు. నిజామాబాద్ వాసులు ఏళ్ల తరబడి పసుపు బోర్డు కోసం కలలు కంటున్నారు. ఇప్పుడు ఇది సాకారమైంది. నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఏర్పాటు చేయాలని మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్‌గా గంగారెడ్డి నియమితులయ్యారు. మంగళవారం నాడు జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం జరగనుంది. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఏళ్లుగా వినిపిస్తోంది. 2019 లోక్ సభ ఎన్నికలకు ముందు స్థానిక ఎంపీ ధర్మపురి అర్వింద్ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచారు.

## కౌశిక్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం

- ఇలాంటి చిల్లర చేష్టలతో బీఆర్ఎస్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు: కేటీఆర్



- ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య ఘర్షణ
- పోలీసులకు ఫిర్యాదు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే
- కేసు నమోదు చేసుకున్న కరీంనగర్ పోలీసులు
- నేడు హైదరాబాదులో పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

2




## ఏపీలో ఐపీఎస్‌ల బదిలీలు

- ఐదుగురు ఐపీఎస్ లను బదిలీ చేసిన ఏపీ ప్రభుత్వం
- ప్రస్తుతం గ్రేహౌండ్స్ అస్సాల్ట్ కమాండర్లుగా పని చేస్తున్న ఐపీఎస్ లు
- తక్షణమే అమల్లోకి రానున్న ఉత్తర్వులు

2

## గవర్నర్ కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

- గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ఫోన్



జనవరి13,(నిజం చెపుతాం) ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి సంబరాల కోసం స్వగ్రామం నారావారిపల్లెలో ఉన్న చంద్రబాబు ఇవాళ గవర్నర్ కు ఫోన్ చేశారు. విషెస్ తెలియజేయడంతో పాటు పలు అంశాలపై మాట్లాడారు. కాగా, నారావారిపల్లెలో నేడు చంద్రబాబు బిజీబిజీగా గడిపారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన, తన నివాసం వద్దకు వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



## ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా?..

- మీది ఏ పార్టీ అని ఫిరాయించిన ఎమ్మెల్యేను అడిగినందుకు అరెస్ట్ చేస్తారా?
- కాంగ్రెస్ పాలనలో తెలంగాణ కక్షపూరిత రాజకీయాలకు నిలయంగా మారింది

హైదరాబాద్,జనవరి13,(నిజం చెపుతాం) హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్‌పై ఆ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కౌశిక్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారని, దీనిని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. మీది ఏ పార్టీ అని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేను ప్రశ్నించినందుకే కౌశిక్ రెడ్డిపై కేసులు పెడతారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో పదేళ్లు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ, 13 నెలల కాంగ్రెస్ పాలనలో కక్షపూరిత రాజకీయాలకు నిలయంగా మారడం శోచనీయమన్నారు.ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు బనాయించడం, నిలదీస్తే పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం నిత్యకృత్యం కావడం సిగ్గుచేటు అని రాసుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలు, హామీల అమలు, పరిపాలనను గాలికి వదిలేసి ప్రతిపక్షాలను వేధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని ఆరోపించారు.

## జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

రూ.2,700 కోట్లతో జడ్ మోడ్ సొరంగం నిర్మాణం



జమ్మూకశ్మీర్, జనవరి13,(నిజం చెపుతాం) ప్రధాని నరేంద్రమోదీ సోమవారం జమ్మూకశ్మీర్‌లోని గాందర్‌బల్ జిల్లాలోని జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. శ్రీనగర్ –లేహ్ జాతీయ రహదారిపై సోన్ మార్గ్ ప్రాంతంలో రూ. 2,700 కోట్లతో ఈ జడ్ మోడ్ సొరంగాన్ని నిర్మించారు. కొండచరియలు, మంచు కారణంగా రాకపోకలకు సమస్యగా మారడంతో ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఇది సముద్రమట్టానికి 8,650 అడుగుల ఎత్తులో ఉంది. ఈ సొరంగం ఆరున్నర కిలోమీటర్ల పొడవు ఉంటుంది. 2015లో ప్రారంభమైన దీని నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి.

## పథకాల అమలులో సందేహాలు అవసరం లేదు


- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

- వ్యవసాయ యోగ్యత కలిగిన భూములకు ఎకరాకు రూ.12 వేలు చెల్లిస్తామని వెల్లడి
- జాబ్ కార్డు తీసుకొని, 20 రోజులు పని చేసి ఉంటే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామని వెల్లడి



మిగతా 2వ పేజీలో..

## జపాన్‌లో భారీ భూకంపం



- నైరుతి జపాన్ లో 6.9 తీవ్రతతో భూకంపం
- సునామీ హెచ్చరికలు జారీ చేసిన యూఎస్ జీఎస్
- కాసేపటి తర్వాత సునామీ హెచ్చరికలు ఉపసంహరణ

2

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

రైతు సంక్షేమ పథకాలను కొనసాగించాలని కాంగ్రెస్ సర్కారుకు హితవు



హైదరాబాద్,జనవరి13,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు, వ్యవసాయానికి సంక్రాంతి ప్రత్యేకమైన పండుగ అని చెప్పారు. రైతన్నల జీవితాల్లో వెలుగులు కొనసాగేలా చూడాలంటూ పకృతి మాతను ప్రార్థించారు.

2

# కిషన్ రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు...

**మొదటిపేజీ తరువాయి..**
ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో ఈ సాయంత్రం సంక్రాంతి వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా, చిరంజీవి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. ఈ సంబరాలకు కేంద్రమంత్రులు, పీవీ సింధు, ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి వంటి వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా, ప్రధాని మోదీతో కలిసి చిరంజీవి జ్యోతి ప్రజ్వలన చేశారు. కిషన్ రెడ్డి ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. ఇక, సంక్రాంతి వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రముఖ సినీ గాయని సునీత తన పాటలతో అందరినీ అలరించారు.

# ఏపీలో ఐపీఎస్‌ల బదిలీలు

**మొదటిపేజీ తరువాయి..**
ఆంధ్రప్రదేశ్ లో ఐదుగురు ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. వీరిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఐదుగురు ఐపీఎస్ లు ప్రస్తుతం గ్రేహౌండ్స్ లో అస్సాల్ట్ కమాండర్లుగా పని చేస్తున్నారు.

**బదిలీ అయిన ఐపీఎస్ అధికారులు వీరే:**

**2021 బ్యాచ్ కు చెందిన నవజ్యోతి మిశ్రా - చింతపల్లి ఏఎస్పీగా బదిలీ**

**2022 బ్యాచ్ కు చెందిన మందా జావళి ఆల్ఫోన్స్ - నంద్యాల ఏఎస్పీగా బదిలీ**

**2022 బ్యాచ్ కు చెందిన మనోజ్ రామ్ నాథ్ హెగ్డే - రాజంపేట ఏఎస్పీగా బదిలీ**

**2022 బ్యాచ్ కు చెందిన దేవరాజ్ మనీశ్ - కాకినాడ ఏఎస్పీగా బదిలీ**

**2022 బ్యాచ్ కు చెందిన రోహిత్ కుమార్ చౌదరి - తాడిపత్రి ఏఎస్పీగా బదిలీ.**

ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేరిట ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.

# వాటి ఆధారంగా రైతు భరోసా ఇస్తాం

**మొదటిపేజీ తరువాయి..**
రైతు భరోసాపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా రైతు భరోసా ఇస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు రూ.2,000 కోట్లు, రైతు భరోసాకు రూ.19 వేల కోట్ల చొప్పున ఖర్చు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. ఈ పథకాల అమలులో ఎవరికీ సందేహాలు అవసరం లేదన్నారు.లబ్ధిదారుల ఎంపిక, అమలుకు విధివిధానాలు లోతుగా చర్చించాకే కేబినెట్ ప్రకటన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ యోగ్యత కలిగిన భూములన్నింటికి ఎకరాకు రూ.12 వేలు చెల్లిస్తామన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా వ్యవసాయ శాఖ రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు తీసుకున్న కుటుంబం కనీసం 20 రోజులు పని చేసి ఉండి, సెంటు భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందుతుందన్నారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు కూడా పూర్తిగా అర్హులనే ఎంపిక చేస్తామన్నారు. గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను అధికారులు వెల్లడించాలన్నారు. గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక, ఖరారు జరుగుతుందన్నారు. గ్రామ సభల్లోని అర్హులైన వారికి పథకాల అనుమతి పత్రాలు అధికారులు, ప్రజాప్రతినిధులు అందజేస్తారన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం సంక్షేమ పథకాలు అమలవుతున్నాయా? లేదా? అనేది ఇందిరమ్మ కమిటీలు పర్యవేక్షిస్తాయని వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలు కీలకమన్నారు.

# కేసీఆర్ సంక్రాంతి సందేశం..



**మొదటిపేజీ తరువాయి..**
వ్యవసాయానికి, రైతన్న సంక్షేమానికి పెద్ద పీట వేసిన ఘనత బీఆర్ఎస్ సర్కారుదేనని, దేశంలో మరే ప్రభుత్వమూ రైతుల సంక్షేమం కోసం తమలాగా పాటుపడలేదని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వ్యవసాయానికి పండుగ శోభ సంతరించుకుందన్నారు.తమ పాలనలో రాజకీయాలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం దాదాపు నాలుగున్నర లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. నూతన రాష్ట్రంలో వ్యవసాయం పండుగ కావాలని, పాడి పంటలతో రైతు కుటుంబాలు సంతోషంగా గడపాలని బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడిందని చెప్పారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండగలా చేసి చూపించామని కేసీఆర్ పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని, వాటిని కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. రైతు పండుగ సంక్రాంతి వేడుకలకు వన్నె చేకూర్చేలా నడుచుకోవాలని చెప్పారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి, రైతు సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కార్యాచరణ వేగంగా సత్ఫలితాలను ఇచ్చిందని కేసీఆర్ చెప్పారు. రైతుల సంక్షేమం కోసం నాడు 24 గంటల ఉచిత విద్యుత్, పంట పొలాలకు నీరందించేందుకు చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణం, కాల్వల ద్వారా సాగు నీరు అందించడం, పెట్టుబడి కోసం రైతు బంధు, రైతన్నల కుటుంబాలను ఆదుకోవడానికి రైతు బీమా తదితర సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేశామని వివరించారు.ఈ పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయ రంగంలో ముందంజలో నిలిపామని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఇటు దేశానికి, అటు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కులవృత్తులను ప్రోత్సహించామని, సబ్బండ కులాలకు ఆర్థిక సహకారం అందించి వారి జీవితాల్లో శోభ నింపామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు.

# వాసవి క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో పేపర్ బాయ్స్ కు జర్కిన్‌లను పంపిణీ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 13(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని వాసవి క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో సోమవారం రైస్ మిల్ అసోసియేషన్ యందు సూర్యోదయం కంటే ముందే మేల్కొని పత్రికా రంగంలో తమ వంతు భాగంగా తమ బాధ్యతను నిర్వహించే పేపర్ బాయ్స్ సేవలను గుర్తించి చలి నుండి రక్షణగా వారికి జర్కిన్ లను పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ భువనగిరి క్లబ్ అధ్యక్షులుగా విఎన్ కె సి జి ఎఫ్ బిజ్జాల మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా వి104ఏ డిస్టిక్ గవర్నర్ వి ఎన్ క్రోన్ కె సి జి ఎఫ్ రాచకొండ విజయలక్ష్మి,క్యాబినెట్ సెక్రటరీ వి ఎన్ స్లివర్ కె సి జి ఎఫ్ బిక్కుమల్ల కృష్ణ, క్యాబినెట్ ట్రెజరర్ వి ఎన్ చేయూత మహాదాత కె సి జి ఎఫ్ వెంపటి శబరినాథ్, ఇట్టి కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ... వాసవి క్లబ్ భువనగిరి ఏర్పడి గత 35 సంవత్సరముల నుండి పట్టణ,పరిసర ప్రాంతాలలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నారని రానున్న రోజులలో విద్యా వైద్యం సంబంధించినటువంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు వాసవి క్లబ్ భువనగిరికి తేవాలని ఆశిస్తున్నాను. ముఖ్య అతిథులకు, వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వేద ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విఎన్ బచ్చు రమేష్ మరి కోశాధికారి వి ఎన్ జంగాల హనుమంతరావు డిస్ట్రిక్ట్ వి104ఏ రీజినల్ చైర్మన్ ఐవి పాలకుర్తి వేణుమాధవ్,రీజినల్ సెక్రటరీ కొడిత్యాల నవీన్ కుమార్,జోన్ చైర్మన్ ఆకుల రమేష్,మాజీ డిప్యూటీ గవర్నర్ మంచాల రిషికేష్,మాజీ అధ్యక్షులు చందా మహేందర్,పసుపునూరి మనోహర్ మంచి కంటి రవికుమార్,చీకటిమల్ల రాములు,సోమచంద్ర గుప్త,మంచి కంటి వెంకటేశం,కూరెళ్ళ




జనార్ధన్,జిల్లా వెంకటరమణ,జూలూరు కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**- గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 13(నిజం చెపుతాం)అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేసి మహిళలపై జరుగుతున్న దాడులను ఆపాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని హనుమాన్ వాడలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ బహుమతుల ప్రధానోత్సవ సభలో పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన నిర్భయ, దిశా చట్టాలను పకడ్బందీగా అమలు అయ్యే విధంగా చూడాలని గంటలో నిమిషానికి 12 మంది మహిళల మీద దాడులు దౌర్జన్యాలు వేధింపులు జరుగుతున్న అనేకమంది గృహింసకు లోనవుతున్న బయటికి రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రభుత్వ పథకాలు మారుతున్న మహిళలపై జరుగుతున్న హింస దాడులు ఆగడం లేదని వారు అన్నారు.పేరుకే ప్రభుత్వాలు చట్టాలు చేస్తున్నాయి తప్ప వాటి అమలు విషయంలో చిన్నచూపుతో ఉన్నారని వారు అన్నారు.పాలక ప్రభుత్వాలు మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ కో-కన్వీనర్ కొలుపుల సహన మాట్లాడుతూ ప్రతి మహిళ,విద్యార్థులు రాజ్యాంగపరంగా మహిళలకు ఉన్న హక్కులను,చట్టాలను తెలుసుకోవాలన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు ఇతర విషయాలపై



అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుతోపాటు స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలన్నారు . పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. ప్రజా ఉద్యమాలలో పాల్గొనాలని కోరారు. వీరితోపాటు ప్రజాసంఘాల పట్టణ నాయకులు బర్ల వెంకటేశం,డివైఎఫ్ఐ మాజీ జిల్లా కమిటీ సభ్యులు ఆరే విజయ్, నాయకులు అజయ్, నిర్వాహకులు కొలుపుల శ్రీనిజ,నిఖిలేశ్వర్, నాగేశ్వరీ,సింధూజ మహిళలు పాల్గొన్నారు.

# వైభవంగా గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం...





**-పాల్గొన్న ప్రభుత్వ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**-గోవింద నామస్మరణంతో మారుమ్రోగిన ఆలయా ప్రాంగణం**

రాజాపేట,జనవరి13(నిజంచెపుతాం) ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా రాజపేట మండలం రఘునాధపురం,రేణికుంట వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చక బృందం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై స్వామి వారి సన్నిధిలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు..ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అర్చక బృందం, ఆలయ కమిటీ మేళతాళాలతో,పూర్ణకుంభ స్వాగతం పలికారు.అనంతరం విప్ బీర్ల స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు వేదాశీర్వచనం అందించి తీర్థ ప్రసాదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్,మాజీ సర్పంచ్ శ్రవణ్,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బల్ల యాదేశ్, మండల అధ్యక్షుడు బల్ల మహేష్, బుడిగే వెంకటేష్ గౌడ్,ఇంజ నరేష్,నమిల కేదారి, బింగి రమేష్,బల్ల మురళి, గోలి కిరణ్, బొద్దుల నగేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# యువత క్రీడరంగంలో రాణించాలి:-డివైఎఫ్ఐ..

మునుగోడు జనవరి 13(నిజం న్యూస్):- యువతీ యువకులు క్రీడల్లో రాణించాలని మునుగోడు ఎస్సై ఇరుగు రవి అన్నారు, మునుగోడు మండల పరిధిలోని కల్వకుంట్ల గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి క్రీడోత్సవాలలో భాగంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి తో కలిసి క్రీడలను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువకులలో ఉన్న నైపుణ్యతను వెలికి తీయడానికి డివైఎఫ్ఐ మంచి ప్రయత్నం చేస్తుందని కొనియాడారు, క్రీడల వల్ల యువకులలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని, కులమత బేధాలు లేకుండా యువకులందరూ క్రీడల్లో పాల్గొనాలని కోరారు, యువత చెడు వ్యసనాలకు, గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్, మద్యంకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు, గెలుపు ఓటములను ప్రతి క్రీడాకారుడు సమానంగా స్వీకరించాలని, దేశ భవిష్యత్తు యువకుల చేతుల్లో ఉందని అన్నారు, అంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ , ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటున్న యువతీ యువకులకు స్వాగతం తెలిపారు, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను కోట్ల రూపాయల ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిందని, అట్టి మైదానాలలో క్రీడా సామాగ్రి లేకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు, క్రీడా ప్రాంగణాలు గ్రామ యువతకు ఉపయోగం లేకుండా పోతున్నాయని అన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన యువతీ యువకులు చాలామంది ఉన్నారని, వారి నైపుణ్యాన్ని వెలిక్కి తీయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం



గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తూ, క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు,కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, ప్రజాసంఘాల నాయకులు పగిళ్ల మధు, వరికుప్పల ముత్యాలు, నారబోయిన నరసింహ, బొందు అంజయ్య, అయితగోని యాదయ్య, పగిళ్ల పరమేష్, పగిళ్ల యాదయ్య, బొందు ముత్యాలు, కట్ట మారయ్య, డివైఎఫ్ఐ నాయకులు కట్ట ఆంజనేయులు, కట్ట లింగస్వామి, కట్ట వెంకన్న,వనం సంపత్,కుక్కల బాలస్వామి , కుక్కల మహేష్, చేకూరి ప్రేమ్ సాగర్, కుక్కల కార్తీక్, పగిళ్ల సాయి తేజ,బయ్యా మహేష్, భయ్య సురేష్, సింగపంగా నరేష్, దినేష్, బొందు రాజు, మాదరగొని కిషోర్, అరవింద్ రెడ్డి, మరియు క్రీడాకారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

# ఏజెఆర్ ఫౌండేషన్ సహకారంతో టీ స్టాల్ ప్రారంభం

వలిగొండ జనవరి 13 (నిజం చెపుతాం) ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో సోమవారం టీ స్టాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎడవల్లి నాగేష్ రెండు కాళ్లు పోగొట్టుకోగా నెల రోజుల క్రితం ఇచ్చిన మాట ప్రకారం ఉపాధిని కల్పించిన ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి టీ స్టాల్ ఏర్పాటుకు స్పందించి ఆర్థిక సహకారం అందించడం హర్షించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ టీం సభ్యులు, వెల్వర్తి గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 7 మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం.. మంద శంకర్ మాదిగ



### -మాసాయిపేట ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట,జనవరి13(నిజంచెపుతాం) ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే, లక్ష డప్పులు, వేయి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్ పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు చేసినా వర్గీకరణ జరుగుతుందన్నారు.అనంతరం యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా బైండ్ల( ఒగ్గు) కిషన్, అధికార ప్రతినిధిగా సుంచు భాస్కర్, ఉపాధ్యక్షులుగాచల్లూరి నాగరాజు,గ్యార మహేష్, ప్రధాన కార్యదర్శిగా సుంచు సిద్ధు,సహాయ కార్యదర్శిగా రఘు, కార్యవర్గ సభ్యులుగా సుంచు పెద్దబాబు, బాకి నవీన్,అరుణ్, శ్రీధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు సుంచు ప్రేమ్, మండల కార్యదర్శి నాగరాజు, బర్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి కానుకగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

### - లింగంగౌడ్



మిర్యాలగూడ జనవరి 13 (నిజం చెపుతాం న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బీసీ డిక్లరేషన్ పేరుతో కామారెడ్డిలో పెద్ద ఎత్తున బీసీల సభ నిర్వహించి బీసీలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని చెప్పి వాగ్దానాలు ఇచ్చిందని వెంటనే సంక్రాంతి కానుకగా బీసీ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల కులాల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి బీసీ కుటుంబానికి ఎలాంటి పూచీకత్తు లేకుండా 5 లక్షల రుణం మంజూరు చేయాలని అంతేకాకుండా ప్రభుత్వం సివిల్ కన్స్ట్రక్షన్స్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈ సందర్భంగా జాజుల పేర్కొనారు.

# ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి



వలిగొండ జనవరి 13 (నిజం చెపుతాం) తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. నెలకు 25 వేల పింఛన్ తోపాటు 250 గజాల ఇంటి స్థలం ఇందిరమ్మ ఇండ్లలో 10 శాతం ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు కేటాయించాలని, అమరవీరుల కుటుంబాల అన్నింటినీ ఆదుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ సాధకులుగా గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# సాగునీటి కాలువలో చెత్తను తొలగించిన తాజా మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి



యాదగిరిగుట్ట,జనవరి13(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి,సాదువెల్లి,కాచారం గ్రామాల్లో చెరువులకు సాగు నీరు వచ్చే పొట్టి మర్రి వద్ద ఉన్న కాల్వలో చెట్లు కొమ్మలు పడి నీటికి అడ్డంగా ఉండడంతో విషయం తెలుసుకున్న సాదువెల్లి తాజా మాజీ ఎంపీటీసీ ఎడ్ల రామ్ రెడ్డి సోమవారం కాలువ వద్దకు చేరుకొని చెట్ల కొమ్మలు తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజపేట మండలం కాల్వపల్లి వాగు ద్వారా మూడు గ్రామాలకు నీటిని మళ్లించేందుకు,ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ప్రత్యేక షట్టర్ ఏర్పాటు చేశారన్నారు.ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో గత ఏడాది అక్టోబర్ లో మూడు గ్రామాల చెరువులను నింపడం జరిగింది. చెరువుల్లో నీరు తగ్గుముఖం పట్టడంతో ఇక్కడి ప్రాంత రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా తక్షణమే అధికారులతో మాట్లాడి, ఆదివారం నీటిని విడుదల చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఈప్ప రాజయ్య, జనగం శీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శబరి ఎక్స్ప్రెస్‌లో అన్నదాన సేవ...

### -భక్తుల ఆదరణ పొందిన పులిమేడు ఆశ్రమం





మిర్యాలగూడ జనవరి 13 (నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడ పట్టణంలో పులిమేడు ఆశ్రమం ప్రధాన గురు స్వామి దేశిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శబరిమల అయ్యప్ప స్వామి దర్శన యాత్రలో భాగంగా ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. శబరి ఎక్స్ప్రెస్ రైలులో అయ్యప్ప మాలధారులు మరియు ప్రయాణికులకు సుమారు 1000 మందికి అల్పాహారం, మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గురు స్వామి దేశపు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, “గత 30 సంవత్సరాలుగా శబరి యాత్ర చేస్తున్నాం. గత పది సంవత్సరాలుగా మన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకుని వివిధ పుణ్యక్షేత్రాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రైలులో ప్రయాణం చేసినప్పుడు కూడా ప్రయాణికులకు అల్పాహారం మరియు అన్నప్రసాదం అందిస్తున్నాం. ఈ ఏడాది బిఎల్ఆర్ బ్రదర్స్ సహకారంతో 1000 మందికి సేవలు అందించాం” అన్నారు.ఈ కార్యక్రమంలో పులిమేడు ఆశ్రమ సభ్యులు శాసనసభ్యుడు బిఎల్ఆర్ గారి సేవా భావం నుండి ప్రేరణ పొంది ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి, 27వ వార్డు ఇంచార్జ్ గొట్టిముక్కల లక్ష్మణ్, దేశిడి కిషోర్ రెడ్డి, రంగారావు, దప్పు శ్రీనివాస్, కుప్పాల శ్రీనివాస్, తాళ్ల వెంకట్ రెడ్డి, ఐ మొబైల్ శ్రీనివాస్, మందడి రవీందర్ రెడ్డి, రామారావు, బుల్లెట్ రాజా, శ్యామ్ సుందర్ రెడ్డి, ఓరుగంటి శివ యాదిరెడ్డి, యాదిరెడ్డి, రమేష్ గౌడ్, కొండల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# లావుడి తండ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం...

### - గ్రామాభివృద్ధిలో విశేష భాగస్వామ్యం



మిర్యాలగూడ జనవరి 13 (నిజం చెపుతాం న్యూస్)శ్రీనివాస్ నగర్‌లోని కేఎస్ఏ ఫంక్షన్ హాల్‌లో లావుడి తండ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లావుడి తండ గ్రామం నుంచి వివిధ ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తున్న 105 కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు. కుటుంబ పరిచయాలతో ఉల్లాసభరిత వాతావరణంలో ఈ సమ్మేళనం కొనసాగింది.

**సేవా కార్యక్రమాలు:**

లావుడి తండ ఉద్యోగులు గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తూ పాఠశాల అభివృద్ధికి చేయూతనిచ్చారు. కరోనా సమయంలో బాధిత కుటుంబాలకు కిట్లు పంపిణీ చేసి, తగు జాగ్రత్తలు సూచించారు. అంతేకాక, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. మరుగుదొడ్ల నిర్మాణానికి అధికారులతో సమన్వయం చేస్తూ గ్రామం అభివృద్ధిలో విశేష పాత్ర పోషించారు.ప్రముఖులు పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జగన్, ప్రధాన కార్యదర్శి కోట వరలక్ష్మి, డాక్టర్ బాలాజీ, ఎల్ఐసి ఆఫీసర్ చందు, ఏ ఎస్ ఐ విజయకాంత్, డాక్టర్ లింగారాజ్ చౌహాన్, డాక్టర్ సైదా నాయక్, డాక్టర్ నాగేందర్ బాబు, డాక్టర్ రాజా, భగవాన్ నాయక్, భూపతి, చీను తదితరులు పాల్గొన్నారు.ఈ సమ్మేళనంలో పాల్గొన్న వారంతా గ్రామ అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజాసేవకే అంకితమైన ముద్దసాని నరసింహారెడ్డి...

### -సంతాప సభలో కంచర్ల రామకృష్ణారెడ్డి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు





వలిగొండ జనవరి 13 (నిజం చెపుతాం) ముద్దసాని నరసింహారెడ్డి మండల పరిధిలోని మొగిలిపాక గ్రామ మాజీ సర్పంచ్ తన చిన్ననాటి నుండి ప్రజాసేవకే అంకితమై తన జీవితాంతం కృషి చేశాడని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మొగిలిపాకలో ముద్దసాని నరసింహారెడ్డి సంతాప సభ మామిడి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం నిత్యం పాటుపడిన వ్యక్తి అని ఆయన అన్నారు. గ్రామంలో ఏ ఒక్క కుటుంబానికి ఏ ఒక వ్యక్తికి ఇబ్బంది అయినా కులం, చిన్నా, పెద్ద తేడా లేకుండా సేవ చేసిన వ్యక్తి అని ఆయన కొనియాడారు. ప్రజల కోసం పనిచేసినటువంటి నరసింహారెడ్డికి సభకు ముందు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. మొగిలిపాకలో చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచినగొప్ప వ్యక్తికి విగ్రహము పెట్టాలని సభలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతాప సభ నిర్వాహకులు ముదసాని శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్తిరెడ్డి, పబ్బు ఎల్లయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు మర్రి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సిపిఐ(ఎం) మండల నాయకులు మొగిలిపాక గోపాల్, బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు రాచకొండ కృష్ణ, నరసింహారెడ్డి కుమారులు ముద్దసాని నరోత్తం రెడ్డి, ముద్దసాని నవీన్ రెడ్డి, అల్లుడు దుర్గారెడ్డి, పులిపలుపుల రాములు, మాజీ సర్పంచులు జక్క గణేష్ రెడ్డి, జక్కుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్, సామ ఇంద్రారెడ్డి, మొగిలిపాక పాపయ్య, నరేంద్ర చారి, నాయకులు యాస అంజిరెడ్డి, నిషాకర్ రెడ్డి, మహంకాళి సిద్దయ్య, గంట బిక్షపతి, మచ్చ మల్లేశం, మాజీ అధ్యక్షులు మర్ల మల్లేశం, వెంకన్న, సింగల్ విండో మాజీ డైరెక్టర్ జక్క నరసింహారెడ్డి, జడిగే నరసింహ, మచ్చ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రీశుడి ని దర్శించుకున్న తెలంగాణ శాసనసభాపతి



యాదగిరిగుట్ట,జనవరి13 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానాన్ని సోమవారం తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సందర్శించారు.ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి,స్వామివారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ప్రధానలయంలో స్వయంభులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ముఖమండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా,ఈవో భాస్కరరావు స్వామి వారి శేష వస్త్రం,ఫోటో, ప్రసాదం అందజేశారు.

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ద్దైద రవీందర్ చేతులమీదుగా మన తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నకిరేకల్ జనవరి 13( నిజం చెప్తాం ): నల్లగొండ జిల్లా నకిరేకల్లో మన తెలంగాణ దినపత్రిక క్యాలెండర్ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ద్దైద రవీందర్ సోమవారం ఆవిష్కరించారు. మన తెలంగాణ దినపత్రిక అనతి కాలంలో ప్రజాదారణ పొందిందని తెలిపారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రభుత్వ సహకారంతో వాటి పరిష్కారానికి దృఢ సంకల్పంతో పనిచేస్తుందని, యాజమాన్యం నిక్కచ్చి వార్తలు అందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. పత్రికా రంగంలో మంచి గుర్తింపు సాధించిన మన తెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి పాఠకులకు ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ జర్నలిస్టులు నరసింహ శంకర్ సైదులు చందు అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ మహేష్ వంటేపాక నక్షత్ ఎండి యూసఫ్ పందిరి సతీష్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# నిజం చెపుతాం తెలుగు దినపత్రిక 2025 సంవత్సర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




### బీజేపీ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో

మోటకొండూరు : జనవరి 13(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, బిజెపి పార్టీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అనంతుల పాండు రంగారెడ్డి,బీజేపీ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాజుల బాలరాజు గౌడ్ చేతుల మీదుగా నిజం చెపుతాం తెలుగు దినపత్రిక ఆంగ్ల సంవత్సర 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజం చెపుతాం తెలుగు దినపత్రిక జిల్లా బ్యూరో గట్టికొప్పుల శ్రీనివాస్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అలేటి నాగరాజు,యూవమోర్చ మండల అధ్యక్షులు భూమాండ్ల సతీష్, మండల సోషల్ మీడియా కన్వినర్ శనిగరం ప్రదీప్, భూమాండ్ల మురళి మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోదాదేవి సమేత రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం



వలిగొండ జనవరి 13 (నిజం చెపుతాం) మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీ గోదాదేవి రంగనాథ స్వామివార్ల కళ్యాణ మహోత్సవం అర్చకులు, వేద పండితులచే అంగరంగ వైభవంగా భక్తజన సమూహంతో కన్నుల పండుగగా నిర్వహించడమైనది. అనంతరం"నాట్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్యాన్స్" నల్లగొండ వారిచే కూచిపూడి, భరతనాట్యం మరియు"చిందు యక్షగాణ కళాబృందం వారిచే మాయ సుభద్ర"నాటకం నిర్వహించడం జరిగింది. దేవస్థానం చైర్మన్, కార్యనిర్వహణాధికారిచే శ్రీ గోదారంగనాథ స్వామి వార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందచేశారు. జంగారెడ్డి పల్లి వాస్తవ్యులు బద్దం పుల్లారెడ్డి దంపతులచే భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్తలు కొడితాల కరుణాకర్, అర్రూర్ వెంకటేష్, శ్రీ రేఖల ప్రభాకర్, మైళ్ల అంజయ్య, బండి రవికుమార్, గుండు జగన్ మోహన్ రెడ్డి, అంబాల ఊషయ్య, ఈతాప రాములు, జక్కల కేతమ్మ, కొమిరె బాలేశ్వర్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి , మండల నాయకులు, గ్రామ పెద్దలు, అర్చకులు మరియు సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగునీటి కాలువలో చెత్తను తొలగించిన తాజా మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి



యాదగిరిగుట్ట,జనవరి13(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి,సాదువెల్లి,కాచారం గ్రామాల్లో చెరువులకు సాగు నీరు వచ్చే పొట్టి మర్రి వద్ద ఉన్న కాల్వలో చెట్లు కొమ్మలు పడి నీటికి అడ్డంగా ఉండడంతో విషయం తెలుసుకున్న సాదువెల్లి తాజా మాజీ ఎంపీటీసీ ఎడ్ల రామ్ రెడ్డి సోమవారం కాలువ వద్దకు చేరుకొని చెట్ల కొమ్మలు తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజపేట మండలం కాల్వపల్లి వాగు ద్వారా మూడు గ్రామాలకు నీటిని మళ్లించేందుకు,ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ప్రత్యేక షట్టర్ ఏర్పాటు చేశారన్నారు.ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో గత ఏడాది అక్టోబర్ లో మూడు గ్రామాల చెరువులను నింపడం జరిగింది. చెరువుల్లో నీరు తగ్గుముఖం పట్టడంతో ఇక్కడి ప్రాంత రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా తక్షణమే అధికారులతో మాట్లాడి, ఆదివారం నీటిని విడుదల చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఈప్ప రాజయ్య, జనగం శీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భోగిమంటల వేడుకలలో బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల (నిజం చెవ్వుతాం)లిబావట్ల పట్టణంలోని శ్రీ క్షిర భావనారాయణ స్వామి దేవస్థానం దగ్గర భోగి మంటలు వెలిగిస్తున్న బాపట్ల ఎమ్మెల్యే వేగేసేన నరేంద్ర వర్మ....లిఈ కార్యక్రమంలో బాపట్ల కూటమి నాయకులు ప్రజలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# తుంగతుర్తి లో అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం



తుంగతుర్తి జనవరి 13 నిజం చెపుతాం ధనుర్మాస సందర్భంగా చివరి రోజున గోదాదేవికి కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలోని రామాలయంలో ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు ఆధ్వర్యంలో, ప్రత్యేకంగా పూజ నిర్వహించి నూతన పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి ఆటపాటలతో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారుఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముత్యాల వెంకన్న తల్లాడ కేదారి డాక్టర్ వైలెన్ చారి బండారు దయాకర్ పెద్ద బోయిన అజయ్ కుమార్ పోలవరపు సరస్వతి తల్లాడ సూర్య కళ బండారు విజయ మహిళా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# మండల స్థాయి షటిల్ టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన లడాయి గడ్డ యువకులు అన్నం సంపత్ రెడ్డి,తాడూరి సైదులు



గూడూరు మండల రిపోర్టర్ జనవరి 13(నిజం న్యూస్ )కొత్తగూడ మండలం వేలుబెల్లి గ్రామంలో సుభాష్ చంద్ర బోస్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి షీటిల్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీల్లో లడాయి గడ్డ టీం అద్భుత ప్రదర్శనతో రెండవ బహుమతిని కైవసం చేసుకుంది.లడాయి గడ్డ టీం తరపున అన్నం సంపత్ రెడ్డి మరియు తాడూరి సైదులు తమ ప్రతిభతో అందరి ప్రశంసలు పొందారు. ఈ విజయంతో వారు గ్రామానికి గర్వకారణంగా నిలిచారు.పోటీలను విజయవంతంగా నిర్వహించిన సుభాష్ చంద్ర బోస్ యువజన సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము అని సంఘ అధ్యక్షులు తెలిపారు.ఈ కార్యక్రమం లో క్రీడాకారులు పాల్గొన్నారు.

# పండగ పూట పేద ప్రజలపై ఆర్టీసీ భారం

## - గోపాల్ నారాయణ, క్యాట్కో రాష్ట్ర ఉపాధ్యక్షులు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 13 (నిజం చెపుతాం)తేదీ 12 జనవ రి 2025 సాయంత్రం 8 గంటలకు టీఎస్ 07 యు జె 4699 బస్ డిపో బస్సులో సామాన్య జీవునికి ప్రయాణ బరువు కింద 70/టికెట్ ఛార్జ్ ని 100/రూపాయలు వంద రూపాయలు వసూలు చేసి స్పెషల్ బస్సు అని స్టిక్కర్ వేయడం జరిగింది ఆ స్టిక్కర్లో స్పెషల్ వసతులు సీటు లేదు స్టాండింగగా నిలబడి ప్రయాణం చేయడంఎస్పీ బస్ లో ప్రత్యేకత .అలాగే డిస్టిక్ ఫోరం కమిషన్,డిస్టిక్ కమిషన్ మీడియేటర్ సభ్యులు డి. గోపాల్ నారాయణ కూడా అదే బస్సులో వంద రూపాయలు టికెట్ ఇచ్చి స్టాండింగ్ గా నిలబడి రావడం జరిగింది ఈ ఆర్టీసీ బస్సుల టికెట్ మోగించడం సామాన్య జీవునికి అదిక భారంగా మారింది దయచేసి స్పెషల్ బస్సులో 1.5 ఎక్స్ట్రా తీసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎం తెలియజేయడం జరిగింది దానికాను 40/ ఎస్టా టికెట్పై వేసి సంక్రాంతి మోతను సామాన్య కూలివానికిబారం గా వేయడం వల్ల దీనిపై డిస్టిక్ కమిషన్ పిటిషన్ వెయడం జరుగుతుంది. కనుక డిపార్ట్మెంట్ వాళ్ళు రెస్పాన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి.

# మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతి పట్ల సంతాపం తెలిపిన వనపర్తి గిరిజన సేవా సంఘం అధ్యక్షులు చంద్రు నాయక్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 13 (నిజం చెపుతాం)నాగర్ కర్నూల్ ప్రజలకు సుదీర్ఘకాలం పార్లమెంటు సభ్యునిగా సేవలందించి, తెలంగాణ రాష్ట్ర సాధన లో పార్లమెంట్ లో పోరాడిన యోధున్ని కోల్పోవటం బాధాకరం.మంద జగన్నాథం ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ,శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన చంద్రునాయక్.

# గోదాదేవి వేణుగోపాల స్వామి కళ్యాణం మహోత్సవం



హుజూర్ నగర్ జనవరి 13 నిజం చెపుతాం న్యూస్ గోదా రంగనాయక స్వామి ( గోదాదేవి వేణుగోపాల స్వామీ కళ్యాణం) అత్యంత వైభవంగా కన్నుల పండుగ జరిగినది, తదనంతరం లిమహా అన్నదాన కార్యక్రమం భక్తుల సహకారంతో జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య. తిపిరిశెట్టి హరీష్ కుమార్. మేరిగా కవిత. వేముల నరసింహారావు. కోల కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు. మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు. మధుసూదనాచార్యులు, దీవి ప్రసన్నకుమారా చార్యులు, శివరామ్ శర్మ, యరగాని నాగన్న గౌడ్ గూడెపు శ్రీనివాస్ ఈడుపుగంటి సుబ్బారావు, హుజూర్ నగర్ సీఐ చరమందరాజ్, ఎస్సై ముత్తయ్య, మరియు మంత్రి ప్రగడ వెంకటేశ్వరరావు, గండు సైదులు, యరగాని గోపాలం. రామస్వామి గౌడ్, యరగాని భిక్షం, యరగాని నరసింహారావు, చిమాట చిన్న సైదులు, మాడుగుల కనకయ్య, లింగయ్య, వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గిరిధర్, నాగరాజు, ముడుంబై లక్ష్మి, గిరిజ కుమారి, అనసూర్యమ్మ, ఉషారాణి, పద్మ, నాగమణి, విజయలక్ష్మి, రూప, కళావతి, పద్మ, కోలాట బృందం బేతవోలు వారు మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు పాల్గొన్నారు

# శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ

## - భోగి పండుగ సందర్భంగా పూజా కార్యక్రమాలు.
## - ఆలయ పూజారి శివయ్య గారి ఆధ్వర్యంలో



నేరేడుచర్లజనవరి 13 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పట్టణంలోని శివాలయంలో సంక్రాంతి భోగి పండుగ సందర్భంగా సోమవారం రాజు కావడంతో శివాలయంలోస్వామివారిని ప్రత్యేక అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి ఆలయ పూజారి శివయ్య గారి ఆధ్వర్యంలో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలోభక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి పండుగ గ్రామీణ సంస్కృతి,సంప్రదా యాలకు నెలవు..

## - రంగవల్లులు మహిళల్లోని సృజనాత్మకతకు ప్రతీకలు
## - ఓం ఫౌండేషన్ సంక్రాంతి సంబరాల్లో "వనమాడి"





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 13:-..సంక్రాంతి పండుగ గ్రామీణ సంస్కృతి, సంప్రదా యాల కు నెలవని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు.ఓం ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొండబాబు పాల్గొన్నారు. ఈ పండుగకు స్వగ్రామాల కు దూరంగా ఉన్న వాళ్ళం తా తమ వారందరితో పండుగను ఘనంగా చేసుకుంటారన్నారు. సంక్రాంతి పండుగ అందమైన రంగవల్లులకు ప్రతీకని,మహిళల్లోని సృజనాత్మకతకు ఈ ముగ్గుల పోటీలు అద్దం పడతాయన్నారు. అనంతరం ఓం పౌండేషన్ ప్రతినిధులతో కలసి భోగి మంటలు వెలిగించారు. ప్రత్యేక అకర్షణగా నిర్వహించిన ముగ్గుల పోటీలను తిలకించారు.ఈ పోటీల్లో పాల్గొన్న మహిళ లు,చిన్నారులను ప్రత్యేకం గా అభినందిం చారు. సంక్రాంతి సంబ రాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.కాకినాడ 35వ డివిజన్లో ఓం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మందపాటి ఉదయభాస్కర్ ఆధ్వర్యం లో నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి టౌన్ ప్రెసిడెంట్ మల్లిపూడి వీరు,టిడిపి నాయకులు బచ్చు శేఖర్ ,35 వార్డ్ యూనిట్ ఇంచార్జ్ పసుపులేటి వెంకటేశ్వర రావు,చెన్నంశెట్టి గోవింద రాజులు,గుమ్మాల చిన్న,చింతలపూడి రవి జనసేన నాయకులు అడబాల సత్యనారా యణ,అడబాల రాజేంద్ర కూటమి సభ్యులు పాల్గొ న్నారు.ఓం ఫౌండేషన్ మహిళా విభాగం ప్రతినిధులు శ్రీలేఖ, సూర్యకుమారి,దమయంతి,అనీషా ల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళ లకు ప్రథమ బహుమతిగా సైకిలు,ద్వితీయ బహు మతిగా వెట్ గ్రైండర్, గ్లాస్ గ్యాస్ స్టవ్, కన్సో లేషన్ బహుమతులను ఎమ్మెల్యే కొండబాబు చేతుల మీదుగా అంద చేశారు.

# గ్రామీణ సంప్రదాయాలు సంస్కృతులను ప్రోత్సహించాలి

## - తాలాటం మురళీకృష్ణ




నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా): పల్లెటూళ్లలో ఉన్న యువత ప్రతిభను,సుజనాత్మకను వెలిక తీయడానికి సంక్రాంతి సంబరాల పోటీలు దోహదపడతాయని పెదపూడి ఎస్సై రామారావు అన్నారు. కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం, కరకుదురు గ్రామంలో సేవక్రీయం ట్రస్ట్ అధినేత తలాటం మురళీకృష్ణ ఆధర్యంలో సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. జనసేన వీర మహిళ పాఠం శెట్టి కాశీరాణి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెదపూడి ఎస్సై రామారావు హాజరయ్యారు. ఈ ముగ్గుల పోటీల్లో సుమారు 50 మంది మహిళలు పాల్గొనగా వారిలో ప్రథమ విజేత రోకల దేవి, ద్వితీయ విజేత బెజ్జవరపు శ్రీలక్ష్మి, తృతీయ విజేత లక్ష్మీ దుర్గ దేవిలు విజేతలుగా నిలిచారు. మొదటి, ద్వితీయ, తృతీయ విజేతలకు పది వేలు, ఏడువేలు, ఐదువేలు బహుమతులు ఎస్సై రామారావు చేతుల మీదుగా అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ మతులు అందజేశారు, ఎస్సై రామారావు మాట్లాడుతూ సేవ కీయం ట్రస్ట్ చైర్మన్ తలాటం మురళీకృష్ణ వారి మిత్రబృందం పోటీలు ఉత్సాహంగా నిర్వహించడం చాలా అభినందనమని అన్నారు. పాఠం శెట్టి కాశీరాణి మాట్లాడుతూ తలాటం మురళీకృష్ణ కరకుదురు గ్రామానికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, ఈ ఒక్క గ్రామానికే కాకుండా పెదపూడి మండలం లో ఉన్న పెద్దాడ గ్రామంలో ఉన్న అనాధ ఆశ్రయానికి లక్ష యాభై వేల రూపాయలు విరాళం అందజేశారని, అలాగే కరకుదురు గ్రామంలో ప్రతి గుడికి ఒక్కొక్క గుడికి రెండు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి మైక్ సెట్లు బాక్సులు డొనేట్ చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామంలో గుడికి, బడికి తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి ఎన్నో కార్యక్రమాలు చేశారని, తాలాటం మురళీకృష్ణ కి ఆ దేవుడు ఆశీస్సులు తనపై ఉండి ఇంకా ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు చేయాలని పాఠంశెట్టి కాశీరాణి అన్నారు. ట్రస్ట్ అధినేత తలాటం మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది సొంత గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గులు, వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. న్యాయ నిర్ణేతలుగా ఐదుగురు మహిళలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వుంద్రు చంద్రకళ సత్యనారాయణ, జనసేన వీర మహిళ పాఠం శెట్టి కాశీరాణి, మాజీ ఉపసర్పంచ్ పాఠం శెట్టి త్రిమూర్తులు, పాఠం శెట్టి వెంకటేష్, పెద్దాడ డిసి చైర్మన్ సాన శ్రీను, మాజీ సర్పంచ్ సింగినీడి దత్తుడు, హితాకరిణి సమాజం మాజీ డైరెక్టర్ వుంద్రు సత్యనారాయణ, తోటకూర శ్రీను, పాఠం శెట్టి చక్రి, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TEL-TEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



కోదాడ, జనవరి 13 (నిజం చెపుతాం) నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యూజే 143 యూనియన్ అధ్యక్షులు వజ్జే వీరయ్య, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ కు ధన్యవాదాలు.కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని నియోజకవర్గ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలచలం నరేష్ అన్నారు. సోమవారం ఆయనమాట్లాడుతూ...కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా కొలిచలం నరేష్ ను నియమించినందుకు సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యూజే 143 యూనియన్ అధ్యక్షులు వజ్జే వీరయ్య, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. యూనియన్ జిల్లా నాయకుల ఆదేశాలతో ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఇచ్చిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టియుడబ్ల్యూజే 143యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్, టీయూడబ్ల్యూజే 143 యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు సలహాలు సూచనలతో యూనియన్ బలోపేతంలో భాగంగా ముందుకు కొనసాగుతానన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక కొరకు



**- విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులుఆకారపువెంకటేశ్వర్లు దేవులపల్లి శంకరాచారి ప్రకటనలో తెలిపారు.**

నేరేడుచర్ల జనవరి 13 నిజం చెపుతాంన్యూస్: నేరేడుచర్ల మండలంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికల నిర్వహించుటకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సంఘం ప్రతినిధులుఆకార వెంకటేశ్వర్లు దేవులపల్లి శంకరాచారి సమావేశంలో తెలిపారు విశ్వబ్రాహ్మణ సంఘం గత పాలకవర్గం సమయం పూర్తయినందున నూతనంగా విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నిక కొరకు ఎలక్షన్ జరుపుకునేందుకు ఈనెల 16వ గురువారం ఉదయం 10 గంటలకు విశ్వబ్రాహ్మణ సంఘం బిల్డింగ్ జాన్పాడు రోడ్డులో ఉన్నటువంటి సంఘం బిల్డింగ్ దగ్గరికి విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులందరూ , విశ్వబ్రాహ్మణ సంఘం మండలం పట్టణ ంలో ఉన్న విశ్వబ్రాహ్మణ సంఘం కుల పెద్దలునాయకులు సభ్యులు ప్రతి ఒక్కరు పేరుపేరునా సంఘం ఎలక్షన్ల గురించి మాట్లాడటానికి తప్పకుండా రావాలని విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు కమిటీ సభ్యులు తెలిపారు.

# నల్లచెరువు క్రికెట్ క్రీడాకారులకు గ్రామ నాయకుల తోడ్పాటు



మాడ్గుల జనవరి 13 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం నల్లచెరువు గ్రామ క్రికెట్ క్రీడాకారులకు అదే గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు తమ వంతు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆ గ్రామ క్రీడాకారులు తెలిపారు.గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న సందర్భంగా గ్రౌండ్ నిర్మాణానికి రెడ్డి కృష్ణారెడ్డి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం,గెలుపొందిన మొదటి జట్టుకు 10 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 7 వేల రూపాయలు బోదాసు వెంకటేష్ అందజేస్తున్నట్లు క్రీడాకారులు వివరించారు.అదేవిధంగా క్రికెట్ జట్టుకు రెడ్డి తిరుపతిరెడ్డి,కళ్ళు దర్శన్ రెడ్డిలు క్రీడా దుస్తులు,లిక్కి హరీష్ రెడ్డి,బోదాసు శివ సమకూర్చిన క్రికెట్ కిట్టును క్రీడాకారులకు అందజేసినట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన క్రికెట్ జట్లు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు...



గండిపేట్, జనవరి 13 (నిజం చెపుతాం): కార్వాన్ నియోజకవర్గంలోని సబ్జీ మండి సమీపంలోని వీరాభిమన్యు కల్చర్ అసోసియేషన్ ప్రాంగణంలో మామిడి మాధవి నాయకత్వంలో సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ సంబరాలలో మహిళలకు, బాలికల కోసం వేర్వేరు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కల్వ సుజాత, కార్వాన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఉస్మాన్ బీన్ మహమ్మద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరాభిమాని కల్చర్ అసోసియేషన్ అధ్యక్షులు గుడుమని సదానంద్, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, రాజ్యలక్ష్మి, సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, శోభ పాండే, నర్మదా, దుర్గాప్రసాద్, వనజ, యువ కాంగ్రెస్ నేత సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత నేరేడుచర్ల యూత్ రక్తదాన శిబిరం ఏర్పాటు...

**- రక్తదాన శిబిరం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ప్రకాష్.**



నేరేడుచర్లజనవరి 13 నిజం చెపుతాం న్యూస్:సంక్రాంతి వివేకానంద్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం పాత నేరేడుచర్ల రామాలయం నందు సోమవారం పాత నేరేడుచర్ల యూత్ తరపున నిర్వహించిన రక్తదాన శిబిర కార్యక్రమంలో పాల్గొన్న 54 మంది రక్తదాతలు తలసేమియాతో బాధపడే చిన్న పిల్లలకు రక్తదానం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారని క్యాంప్ ఆర్గనైజర్ దేవిరెడ్డి నాగిరెడ్డి రక్తదాతలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంను పట్టణ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో దొండపాటి అప్పిరెడ్డి , కొణతం చిన్న వెంకటరెడ్డి సంకలమద్ది సత్యనారాయణరెడ్డి కొణతం నాగిరెడ్డి , బాల వెంకటేశ్వర్లు గారు, కొదమగుండ్ల సరిత గారు , తాళ్ల నరేందర్ రెడ్డి , చిలక రాజు శ్రీనివాస్ సరికొప్పుల నాగేశ్వరరావు, వాస కరుణాకర్ ,పల్లయ్య , హుస్సేన్ రవీందర్ రెడ్డి క్యాంపు ఆర్గనైజింగ్ టీం ఎడవల్లి సైదిరెడ్డి , కొణతం కిరణ్ రెడ్డి, చిలకరాజు రాము, డీకొండ కార్తీక్, పొలిశెట్టి గోపి, ఎం.అనిల్, సతీష్ , సురేష్ మరియు జన చైతన్య ట్రస్ట్ అధ్యక్షులు పారా సాయి అండ్ సభ్యులు శివ, రమేష్, తదితరులు , సంకల్ప ఫౌండేషన్ టీమ్, బ్లడ్ బ్యాంక్ టీం, నేరేడుచర్ల హెల్త్ టీం , సామాజిక సేవకులు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా దేవిరెడ్డి నాగిరెడ్డి రక్తదాతలకు, క్యాంపుకు సహకరించిన పెద్దలకు, మిత్రులకు పండ్ల దాత కొణతం కిరణ్, ఎగ్స్ దాత సిరికొండ నాగరాజు, ఫ్లెక్సీ డిజైనర్ కుసుమ సాకేత్ రెడ్డి ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారుసరికొప్పుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి క్యాంపు ఆర్గనైజేషన్ చేసినందుకు టీం సభ్యులందరినీ, సహకరించిన అందరినీ అభినందించారు

# ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత

**- జాన పథం ఆర్గనైజేషన్ నిర్వాహకులు మొగిళ్ళ చిన్ని కృష్ణ...**



మాడ్గుల జనవరి 13 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలో జ్ఞానపథం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసినట్లు జ్ఞానపథం ఆర్గనైజేషన్ నిర్వాహకులు మొగిల్ల చిన్ని కృష్ణ తెలిపారు.ఈ మేరకు నిర్వహించిన ముగ్గుల పోటీలో మొదటి విజేతగా నిలిచిన ఈర్లపల్లి మనిషా కు 5 వేల రూపాయలు,ద్వితీయ విజేతగా నిలిచిన అన్నేపాక శ్రీలతకు 3 వేల రూపాయలు,తృతీయ విజేతగా నిలిచిన అన్నేపాక చందన కు 2 వేల రూపాయలు ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ 500 రూపాయల నగదుతో పాటు జ్ఞానపదం ఆర్గనైజేషన్ 2025 సంవత్సర క్యాలెండర్ ను అందజేసినట్టు ఆయన వివరించారు.ఈ ముగ్గుల పోటీలో న్యాయ నిర్ణేతలుగా హైవతి,సింధు,బినిష్ లు వ్యవహరించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు సూదిని శరత్ రెడ్డి,తెలుగమల్ల వంశీ,గౌని అరవింద్ గౌడ్,డీఎస్ఓ ధార రాములు,మసన విష్ణు,చిక్కుడు రాజు, పాఠశాల చైర్మన్ అలివేలు, చిక్కుడు మధు, కోన సాయి తేజ తదితరులు పాల్గొన్నట్లు ఆయన చెప్పారు.

# లంగర్ హౌస్, గోల్కొండ డివిజన్ బిజెపి అధ్యక్షులుగా శ్రీకాంత్ రావు, సతీష్...



గండిపేట్, జనవరి 13 (నిజం చెపుతాం): భారతీయ జనతా పార్టీ లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులుగా డి. శ్రీకాంత్ రావు, గోల్కొండ డివిజన్ అధ్యక్షులుగా జి. సతీష్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రావు, సతీష్ లు నియామకమయ్యారు. పార్టీలో కష్టపడిన కష్టపడిన వారిని గుర్తిస్తుందని వారు తెలిపారు. డివిజన్లో ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. తమకు డివిజన్ల అధ్యక్షుల పదవులు అప్పజెప్పినందుకు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తోపాటు కార్వాన్ ఇన్చార్జి అమర్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ కోవెల రంగనాయక స్వామి దేవాలయంలో సంక్రాంతి పండుగ మహోత్సవం...





**- ఘనంగా శ్రీ గోదా రంగనాథం స్వామి కళ్యాణ మహోత్సవం...**

గండిపేట్, జనవరి 13 (నిజం చెపుతాం): తిరుపల్లిగడ్డ సాలార్జంగ్ కాలనీ నానల్ నగర్ లోని శ్రీ కోవెల రంగనాయక స్వామి దేవాలయంలో సంక్రాంతి పండుగ మహోత్సవములు ఘనంగా జరిగాయి. ఈ మహోత్సవంలో భాగంగా సోమవారం ఉదయం మొదటి రోజున శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారి కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా విగ్నేశ్వర పూజ, పుణ్యవచనం, మండపారాధన, శ్రీ రంగనాథ స్వామి వారికి పంచామృతులతో అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, అష్టోత్తర పూజ, నీరాజనం, మంత్రపుష్పం, స్వామివారి సుదర్శన హోమం నిర్వహించారు. మహిళలకు రంగోలి పోటీలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వసంత, నర్సింగరావు, జనార్ధన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ దివంగత దేవర కరుణాకర్ ద్వితీయ వర్ధంతి...



గండి పేట్, జనవరి 13 (నిజం చెపుతాం): జనహృదయనేత గుడిమల్కాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దివంగత దేవ కరుణాకర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా రాజలింగయ్య కమిటీ స్టేడియం వద్ద పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గుడిమల్కాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు దేవర వంశీ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. నిరుపేదలకు పలు దుప్పట్లను పంచిపెట్టారు. ఈ సేవా కార్యక్రమంలో పలువురు నాంపల్లి, కార్వాన్ బిజెపి నాయకులు కార్యకర్తలు దేవర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కార్వాన్ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన గంజి రఘునాథ్...

**- చైనా మాంజాతో ప్రజలతోపాటు పక్షులకు కూడా ముప్పు...**



గండిపేట్, జనవరి 13 (నిజం చెపుతాం): సంక్రాంతి పండుగ పురస్కరించుకొని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గంజి రఘునాథ్ కార్వాన్ నియోజకవర్గ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైనా మాంజాతో ప్రజల ప్రాణాలతో పాటు పక్షులకు కూడా ముప్పు ఉందని, అందుకోసం చైనా మాంజాను నిరాకరించాల్సిన అవసరం ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. సాధారణంగా మనం తయారు చేసుకున్న మాంజాతోనే పతంగులు ఎగరవేయాలని వారు ప్రజలను కోరారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# ఉప్పల్ మిని శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 13 (నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో సంక్రాంతి సంబరాలలో హరిదాసులు, గంగిరెద్దులు, పిట్టల దొర , ఎరుకలసాని, బుడబుక్కల, జంగమదేవరులు సందడి చేస్తున్నారు. మధ్యాహ్నం నుండి విచ్చేసిన సందర్శకుల కోసం పాటలు, విన్యాసాలతో అలరిస్తున్నారు. శ్రీమతి సుందరి రవి చంద్ర గారి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. భోగి పండుగ పురస్కరించుకొని చిన్న పిల్లలందరికి భోగి పళ్ళ ఉత్సవం నిర్వహించారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నివాసంలో భోగి వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 13 ( నిజం చెబుతాం )ఈ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, పాడి కౌశిక్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, సీనియర్ నాయకుడు కార్తీక్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో పుష్య మాస పౌర్ణమి పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 13 (నిజం చెబుతాం) ఉప్పల్ బాగాయత్ లో స్వయంభుగా వెలసిన బొపన్న చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో పుష్య మాస పౌర్ణమి పూజలు జరిగాయి భోగి పండుగ సందర్భంగా అశేష భక్తులు పూజలో పాల్గొన్నారు, ఆలయ అర్చకులు చిర్వ సుమన్ శర్మ భక్తులకు అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వాదాలు అందజేశారు సంతుస్థా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ గౌని శివ శంకర్ గౌడ్ , అడికోపుల సతీష్, జెన్నీ మహేష్ వీరబోయిన బాలకృష్ణ గౌడ్, సునీల్ లు ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో సుమారు 200 మంది భక్తులు పాల్గొన్నారు, సంతుష్ట గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ గా గౌని శివశంకర్ గౌడ్, అడికోపుల సతీష్, మాట్లాడుతూ గత నెల పౌర్ణమి నుండి సుమారు 6 నెలల వరకు పౌర్ణమి రోజున అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మేము ఏర్పాటు చేస్తామని అమ్మవారు అవకాశమిస్తే ప్రతి పౌర్ణమికి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు, ఈ సందర్భంగా డైనింగ్ టేబుల్స్ 4 ఆలయ కమిటీకి అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ఉపయోగటట్టుగా ఏర్పాటు చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ క%శీ%చమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి మరిపెడ రమాకాంత్ రెడ్డి నిదనకవి సుధాకర్, పొట్లూరి ఉపేందర్, సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి, ఏలూరు నరసింహారెడ్డి సాయిబాబా కాలనీవాసులు ఎం చంద్రారెడ్డి సౌల్లా సురేష్, తదితరులు పాల్గొన్నారు

## చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 13 (నిజం చెబుతాం)మల్లాపూర్ జిహెచ్ఎంసి గ్రౌండ్లో భోగి పండుగను పురస్కరించుకునీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాసులతో కలిసి గాలిపటాలు ఎగరవేశారు. అనంతరం తన చిన్ననాటి జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, పతంగులను ఎగిరే వేసేటప్పుడు చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డం రవికుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, జనవరి 13 ( నిజం చెబుతాం)ఏపీలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి, రాష్ట్ర యువ కాపునాడు వైస్ ప్రెసిడెంట్ గడ్డం రవికుమార్ సంబరాల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సినీ ఆటోగ్రాఫ్ మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి భోగి, కనుమ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంక్రాంతి సందర్భంగా జరిగే సంప్రదాయ కోడి పందాల్లోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలు సంక్రాంతి పర్వదినాన్ని సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చిన్నపిల్లలు పతంగులు ఎగరవేసినప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వ బాబు యాదవ్, రాజు యాదవ్, కే. రాజేష్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వంతెన మధు కు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 13( నిజం చెబుతాం) భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ( బి ఆర్ ఎస్ వి ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంతెన మధు తన జన్మదినం సందర్భంగా ఉప్పల్ శాసన సభ్యులు%ఎ%బండారి లక్ష్మా రెడ్డి ని వారి ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా లక్ష్మా రెడ్డి గారు మధు ను శాలువాతో సత్కరించి, మిఠాయి తినిపించి జన్మదిన శుభాకంక్షలు తెలిపారు మరియు 4వ డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ ,5వ డివిజన్ కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి కూడా శాలువా తో సత్కరించి, మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల గొంతుకై సాగుతున్న నిజం చెపుతాం పత్రిక..







### - నిజం చెపుతాం క్యాలెండర్. ఆవిష్కరించిన.. హైకోర్టు. లాయర్ సతీష్ కుమార్.సిఐ రాజు వర్మ..

చర్ల జనవరి 13(నిజం న్యూస్)ప్రజల సమస్యలు పరిష్కారించడంలో నిజం పేపర్ ముందుంటుందని హైకోర్టు లాయర్ సతీష్ కుమార్,చర్ల సిఐ రాజు వర్మ లు పేర్కొన్నారు. సోమవారం నిజం పత్రిక కాల్యెండర్ ను ఆవిష్కరించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల గొంతును వినిపించే నిజం న్యూస్ కాల్యెండర్ ఆవిష్కరించడం ఆనందనీయమన్నారు...సంచలన కథనాలు ప్రచురించి అవినీతి అక్రమాలను అరికట్టడంలో నిజం న్యూస్ దిట్ట అని అభినందించారు.. ఇలాగే ముందుకు సాగి తనదైన మార్క్ ను చాటుకోవాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సిరెడ్డి, వివిధ పత్రిక విలేకరులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన గుసగుసలు





### - మేము చెప్పిందే వేదం, విచిత్రంగా పరిపాలిస్తున్న లోకల్ నాయకులు,

పాలేరు జనవరి 13 నిజం చెబుతాం న్యూస్,,కూసుమంచి మండలం దుబ్బుతండాలో కాంగ్రెస్ లోకల్ నాయకులు నిర్వాకంఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని దుబ్బ తండా గ్రామంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన డబ్బల్ బెడ్ రూం ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లుగా మార్చిన రెవెన్యూ గృహ నిర్మాణ సహకార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిఅర్హులకు కాకుండా కాంగ్రెస్ నాయకుల చెప్పిన కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించారని నిరసన చేపట్టిన గిరిజనులుఇళ్ల ప్రారంభానికి వచ్చిన మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలియకుండా లోకల్ నాయకుల పెత్తనం,నాలుగు మండలాల్లో కూడా అదే పరిస్థితి అసలు ఏం జరుగుతుందో తెలియని అమాయక గిరిజనులు , ఫస్ట్ లిస్టు రెండో లిస్టు మూడో లిస్ట్ అనుకుంటా, ఒకేసారి దళిత బిడ్డలకు మరోసారి సర్వే చేసి నిరుపేదల్లో ఉన్న కుటుంబాలకి కాంగ్రెస్ ప్రభుత్వం క్రమ పద్ధతిలో సర్వే తీసుకొని నిరుపేదలకి ఇల్లు ఇస్తే బాగుంటుందని గ్రామాలలో గుసగుసలు

## గంగారం తండాలో గంగోత్రి న్యూట్రియన్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





జనవరి 13(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోనిజూలూరుపాడు మండలం గంగారం తండా గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా గంగోత్రి న్యూట్రింట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ వారి ఆధ్వర్యంలో గంగారం తండా గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలో గెలిచిన మొదటి ముగ్గురు మహిళలకు చీరలు బహుమతిగా ఇవ్వడం జరిగింది మరియు పాల్గొన్న మహిళలు అందరికీ కూడా ప్రోత్సాహక బహుమతి ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఎంతో ఆనంద వ్యక్తం చేశారు ఇలాంటి కార్యక్రమం మొదటిసారిగా ఊర్లో నిర్వహించినందుకు కంపెనీ వారికి ధన్యవాదములు అని గ్రామ పెద్దలు సర్పంచ్ మరియు మండల అధ్యక్షులు ఆనంద వ్యక్తంచేశారు కార్యక్రమంలో కంపెనీ రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ సీనియర్ సేల్స్ ఆఫీసర్ నాగరాజు డెవలప్మెంట్ ఆఫీసర్ రమేష్ మరియు గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు, ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 13 (నిజం చెబుతాం) చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా సంక్రాంతి ఆటో పోస్టర్ని ఆవిష్కరింపజేశారు అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలని ఏ ఒక్కరు కూడా చైనా ప్లాస్టిక్ మాంజా వాడకుండా సాధారణమైన కాటన్ మాంగాను వాడుకొని సంక్రాంతి సంబరాలు చేసుకోవాలని, చైనా ప్లాస్టిక్ మంజ ప్రజల ప్రాణాలు హరిస్తుందని ప్రభుత్వం కూడా ఇటువంటి ప్లాస్టిక్ మాంజా తయారీదారుల పైనే కఠిన చర్యలు చేపట్టే విధంగా కఠినమైన చట్టాలు తేవాలను కొనియాడారు కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, అన్య బాలకృష్ణ, ముస్లిం శ్రీనివాస్, కోకొండ జగన్, మహబూబ్, పిల్లి నాగరాజ్, నిరంజన్ చారి, ఓంకార్ సింగ్, కడిగే శేఖర్,నవీన్ చారి, శ్యామ్, బూత్కూరు నవీన్, బూత్కూరి లక్ష్మణ్, మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గ ప్రజలకు నూతన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్



జనవరి13(నిజం చెపుతాం న్యూస్):వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ ప్రజలందరూ ఆచరణాత్మక విధానాలను పాటిస్తూ తనకి తానుగా ఆచరించి నవ శకం పైపు పరుగులు తీయాలని కోరుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతీ ఇంటిలో పండుగ సంబరాలు నింపే సంక్రాంతి పర్వదినం సందర్భంగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్వైరా నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి,కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారుప్రతి ఇంటా పచ్చని తోరణాలు రంగవల్లులు అలంకరించుకుని ప్రజలంతా సంతోషాలు పంచుకోవాలని ఆకాంక్షించారుపాడిపంటలతో రైతులు ఉల్లాసంగా ఉండాలని కార్మికులు ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు ఈ పండుగను సుఖసంతోషాలతో జరుపుకుని భోగభాగ్యాలు సంపాదించాలని ఆకాంక్షించారుసాంప్రదాయ పూజలతో కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుని ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.

## తిలక్ నగర్‌లో ఘనంగా భోగి సంబరాలు

హుజూర్ నగర్,:హుజూర్ నగర్ పట్టణంలోని తిలక్ నగర్ లో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. మూడు రోజుల వేడుకల్లో భాగంగా తొలి రోజు భోగి పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. చిన్నా..పెద్దా తేడా లేకుండా జనం పొద్దున్నే లేచి భోగి మంటలు వేసుకున్నారు. తమ లోగిళ్ల ముందు భోగి మంటల కాంతులు విరజిమ్మాయి. ఆ తర్వాత తమ ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేస్తూ సందడి చేశారు.

# కన్నులపండుగగా గోదా రంగనాథస్వామి కళ్యాణం







చర్ల , జనవరి 13( నిజంన్యూస్ )ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో ప్రారంభమయ్యే ధనుర్మాస వ్రతం గోదా దేవి రంగనాథస్వామి వారికి నెలరోజులపాటు రోజుకి ఒక పాశు రంచప్పున పారాయనంచేసి ఇరవై ఏడవరోజున కూడారై రోజున స్వామి వారికి నూట ఎనిమిది కలిశాలలో ప్రసాదమును నివేదించిన తరువాత భోగి పండుగ రోజు గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణం తో ధనుర్మాసం ముగుస్తుంది . అని అందరికీ తెలిసిన విషయమే దానిలో భాగంగా సోమవారం చర్ల మండలంలోని గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగినది మొదట గోదాదేవి విగ్రహమును ఆయిల్ బంక్ ఏరియాలోని ఆర్ఎంపీ డాక్టర్ సుధారాణి వారి ఇంటి వద్ద నుండి మేళతాళాలతో భక్త బృందం ఊరేగింపుగా బయలుదేరి అంబెద్కర్ సెంటర్ బస్టాండ్ మీదుగా గాంధీ బొమ్మ సెంటర్లోని శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ స్వామి దేవాలయం కి చేరుకోవడం జరిగినది.తరువాత రఘు థియేటర్ సెంటర్లో ఉన్న వరలక్ష్మి వారి ఇంటి వద్ద నుండి రంగనాథ స్వామి వారిని భక్త బృందం మేళతాళాలతో శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ స్వామి దేవాలయం వద్దకు తీసుకురావడం జరిగింది. వారిద్దరికీ పూజలు చేసిన అనంతరం వైష్ణవ సాంప్రదాయ ప్రకారం ప్రవర పూజల్లో భాగంగా చేస్తూ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవముగా నిర్వహించడం జరిగినది .ఈ గోదా రంగనాథ స్వామి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మరియు ఈ సందర్భంలో ప్రత్యేకంగా చేసే ప్రసాదం “కదంబం” ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచింది గోదార రంగనాథ స్వామి వారి కళ్యాణం కి హాజరైన భక్తులందరూ కళ్యాణాన్ని కన్నులారా తిలకించి భక్తిపార్వశ్యంలో మునిగిపోయారు. పిదప కళ్యాణం అనంతరం చేసే మాల మార్పిడి నృత్యంలో భాగంగా భక్తులు అందరు ఉత్సహజంగా పాల్గొని నృత్యాలు చేసి స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు అంతరం కదంబ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కరుణాకటాక్షాలు పొందటం జరిగింది .ఈ కార్యక్రమం గాంధీ బొమ్మ సెంటర్లోని శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ స్వామి వారి ఆలయ కమిటీ వారు ఆధ్వర్యంలో మరియు భక్తుల ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించబడింది